విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 30,డిసెంబర్ 2023

రైతు కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - శింగనమల : ప్రస్తుత వర్షపాతం పరిస్థితుల వల్ల రైతులు పెట్టిన పంటలు పూర్తిగా ఎండిపోయి పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి అందక రైతుల అప్పుఊభిలో కూరుకుపోయారని రైతులను కూలీలను తక్షణమే ఆదుకోవాలని, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం డిప్యూటీ తహసిల్దార్ ప్రకాష్ రావుకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్యాంకుల్లో రైతులకు తీసుకున్న రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ అందించి ఆదుకోవాలన్నారు. రైతులు పెట్టిన పంటల వారీగా రైతులకు నష్టపరిహారం అందించాలని, ఎకరాకు 20 వేలు పరిహారం అందించాలని,పంటలకు 50,వేల రూపాయలు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కరువు పరిస్థితుల్లో ఉపాధి కూలీలకు పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారు. వలసలను నివారించి ఉపాధి హామీ పనిని కల్పించి ఒక్కో కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీరంగయ్య, రవిశంకర్, గంపయ్య, మా బ్బా షా, రమణ,నల్లప్ప,శ్రీరాములు రవి, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబానికి ఉద్యోగం కల్పించాలి

విశాలాంధ్ర - తాడిపత్రి : పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం 60 సంవత్సరాల లోపు మృతి చెందిన కార్మికుల కుటుంబానికి ఒకరికి ఉద్యోగం కల్పించాలని సిఐటియు పట్టణ అధ్యక్షుడు రామాంజ నేయులు ఆధ్వర్యం లో నాలుగొవ రోజు ప్రభుత్వానికి దండాలు పెడుతూ, గొంతుకు ఉరితాడు తగిలించుకొని మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో జనాభా పెరుగుదలకు అనుగుణంగా కార్మికుల సిబ్బంది పెంచాలన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. జీవో నెంబర్ 7 రద్దు చేయాలన్నారు. మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ దాదాపు నాలుగున్నర సంవత్సరం అయినప్పటికీ నెరవేర్చక పోవడం మున్సిపల్ కార్మికులపై వివక్ష చూపడమే అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు రామాంజనేయులు,గోపాల్,యాసీన్ మున్సిపల్ కార్మికులు వన్నూరప్ప, లక్ష్మీదేవి, శంకర్, రాముడు పాల్గొన్నారు.

సమ్మెను ఆపే ప్రసక్తే లేదు

విశాలాంధ్ర-రాయదుర్గం, రూరల్: రాష్ట్రవ్యాప్తంగ మున్సిపాలిటీలలో పనిచేసే మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఈ పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్మికుల చేపట్టిన నిరవధికసమ్మె నాలుగో రోజులో భాగంగ మున్సిపల్ కార్మికులకు మద్దతు తెలుపుతూ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటి కైన స్పందించకుంటే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, మున్సిపల్ కార్మికుల చేపట్టిన సమ్మె వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు తిప్పేస్వామి, మల్లేష్ ,రాము ,వెంకటేశులు, తిప్పేరుద్ర ,నరసింహులు, మైలారప్ప,పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

జగన్ సార్ నమ్మించి మోసం చేసావ్

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: సిఎం జగన్మోహన్రెడ్డి ఎన్నికల ముందు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లును నమ్మించి మోసం చేశాడు అని అంగన్వాడీ వర్కర్లు ఆరోపించారు. సమ్మె లో బాగంగా 18వరోజు శుక్రవారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఉదయం10 నుండి సాయంత్రం 4గంటల వరకు దీక్ష చేపట్టారు. జగన్మోహన్రెడ్డి మాటలు నమ్మి మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షురాలు పార్వతి, కార్యదర్శి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

దుర్భాషలాడారు... నాకు న్యాయం చేయండి

శివపురం లక్ష్మీకాంతమ్మ ఆవేదన

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని కెనరా బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ వనితా రెడ్డి బ్యాంకుకు వచ్చిన కస్టమర్లను అసభ్య కర పదజాలంతో దుర్భాషలాడుతోందని శివపురం గ్రామానికి చెందిన లక్ష్మీకాంతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకెళితే శివపురం గ్రామానికి చెందిన లక్ష్మీకాంతమ్మ ప్రతిరోజు పాలను డైరీ కి పోసి మొత్తమును డైరీ వారు కెనరా బ్యాంక్ అకౌంట్ లో జమ చేస్తారని, పాల డబ్బులు ఎంత పడిందో చెక్ చేయించుకునేందుకు బ్యాంకుకు వచ్చి అసిస్టెంట్ మేనేజర్ వనితారెడ్డిని అడిగానని, రెండు బిల్లులు పడి ఉంటే ఒక బిల్లు తీసుకెళ్లారని,అసిస్టెంట్ మేనేజర్ అన్నారు. తీసుకుపో లేదు మేడం అన్నాను. అంతలో నన్ను నానా దుర్భాషలాడి బ్యాంకులో నుండి ముందు బయటకు వెళ్ళిపో..! మీ నాన్నతో చెప్పుకో పో..! నీకు దిక్కు వచ్చిన చోట చెప్పుకో పో అంటూ అసభ్యకర పదజాలంతో దూషించిందని ఆవేదన వ్యక్తం చేసింది. బ్యాంకుకు వచ్చిన వినియోగదారులు వారి వారి పనుల మీద వస్తే బ్యాంకు సిబ్బంది కొందరు వినియోగదారులను నిరాశ నిస్పృహలకు గురి చేస్తున్నారని, పనుల సక్రమంగా చేయడం లేదని గతంలో సిండికేట్ బ్యాంకు ఉన్నప్పుడు సక్రమంగా పనులు జరిగేవని, బ్యాంకుల విలీనంలో భాగంగా కెనరా బ్యాంక్ అయిన తర్వాత వినియోగదారుల పనులు సక్రమంగా జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా హనుమంతు రాయుడు ఎన్నిక

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)రాష్ట్ర కార్యవర్గంలో కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన హనుమంత రాయుడుకి చోటు దక్కింది. ఈనెల 27న విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు హనుమంత రాయుడు శుక్రవారం తెలిపారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం లో విద్యార్థి సమస్యలపై అలుపెరగని పోరాటం నిర్వహిస్తూ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న తనకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనపై మరింత బాధ్యత పెరిగిందని, విద్యారంగ సమస్యల పైన, విద్యార్థి హక్కుల పైన పోరాటాలు కొనసాగిస్తానని ఆయన తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె జయప్రదం చేయండి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆర్డీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులతో ప్రభుత్వ పెద్దలు రెండు దఫాలుగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించడంలో ముందుకు పోనందున జనవరి 6 నుండి చేయాల్సిన సమ్మె జనవరి 3నుండే సమ్మెలోకి పోతున్నామన్నారు,కరోనాను లెక్కచేయకుండా పనిచేసి మరణించిన కార్మికులకు 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ఇవ్వకుండా మోసం చేశారన్నారు. 2014 సం,కంటే ముందు ఉద్యోగాల్లో చేరిన కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నా 10,400 మంది మాత్రమే పర్మినెంట్ అవుతారన్నారు. 35 వేల మంది ఉన్న మున్సిపల్ కార్మికులకు మాత్రం ద్రోహం చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ఇప్పటికైనా నిలబెట్టుకొని మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. భారత దేశంలో ఓక్క కుటుంబం జీవించాలంటే 26 వేలు అవసరం అని ప్రభుత్వ లెక్కలు చెబుతుంటే రాష్ట్రంలో మాత్రం చాలీచాలని వేతనాలు ఇస్తున్నారన్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్,పారశుద్ధ్య కార్మికులు అని తేడాలేకుండా 26 వేలు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. స్కూలల్లో పనిచేస్తున్న స్వీపర్స్,వాచ్మెన్లకు 4 వేలు వేతనం ఇస్తూ గొడ్డుచాకిరీ చేపిస్తున్నారన్నారు. ఫుల్ టైమ్ వర్కర్లుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. ఆప్కాస్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. 60 సం,లు పూర్తి అయిన అనారోగ్యం పాలైన ఇంనీరింగ్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలన్నారు. మున్సిపల్ కార్మిక సంఘం నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించకుంటే జనవరి 3 నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,కోశాధికారి వేణుగోపాల్,సహాయ కార్యదర్శి నాగరాజు,మున్సిపాల్ నాయకులు తిరుమలయ్య,ప్రసాద్, శివకృష్ణ,రామాంజి,అసేన్,దేవమ్మ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను మోసం చేసిన ప్రభుత్వం

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన సీఎం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలను మోసం చేశాడని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. అంగన్వాడీలు చేపట్టిన సమ్మెకు శుక్రవారం ఉరవకొండలో ఎమ్మెల్యే దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంతో సమానంగా ఆంధ్రాలో కూడా అంగన్వాడీలు జీతాలు పెంచుతానని చెప్పిన ముఖ్యమంత్రి హామీని అమలు చేయడంలో విఫలం చెందారన్నారు. పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలన్నారు. అంగన్వాడీల యొక్క సమ్మెకు రాష్ట్రవ్యాప్తంగా కూడా టిడిపి పార్టీ సంఘీభావం తెలుపుతూ వారికి అండగా నిలిచిందన్నారు. గతంలో టిడిపి పరిపాలనలో అంగన్వాడీలకు జీతాలు పెంచడం జరిగిందన్నారు.రాష్ట్రంలో నియంత, రాక్షస పాలన కొనసాగుతుందని ఇలాంటి పరిపాలనలో పెద్ద సంఖ్యలో అంగన్వాడీ మహిళలు రోడ్డెక్కి ఆందోళనలు నిర్వహించడం సాహసోపేతమైన నిర్ణయమని ఆయన అభినందించారు. రాష్ట్రంలో ఎన్నో ఉద్యమాలను పోలీసులు చేత రాష్ట్ర ప్రభుత్వం అణచివేసిందని అయితే అంగన్వాడి యొక్క పోరాటం రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించిందన్నారు. మహిళల యొక్క ఉసురు తగిలన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదని గతంలో ఇలాంటివి అనేక ఉదాహరణలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఎన్నికల్లో 714 హామీలు ఇచ్చి కేవలం నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు.ఇంకా 85 శాతం హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. దీనిపై త్వరలోనే శ్వేత పత్రాన్ని కూడా విడుదల చేస్తామన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన మరో వంద రోజుల్లో అంతమవుతుందని టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీల యొక్క న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, సిపిఎం నాయకులతో పాటు సిఐటియు యూనియన్ నాయకులు కూడా పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో రైతులు సర్వం కోల్పోయారు

----సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్----

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: రైతు సంఘం 13 వ జిల్లా మహా సభలు శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజిఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ముందుగా ఆపార్టీ సీనియర్ నాయకుడు సూర్యనారాయణ రెడ్డి సీపీఐ జెండాను ఎగురవే శారు.అనంతరం అమరవీరుల స్మారక స్థూపాన్ని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటమయ్య ఆవిష్కరించడంతో సీపీఐ, రైతు సంఘం నాయకులు పుష్పాంజలి సమర్పించారు.ఈ నేపథ్యంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోవింద్, మధు యాదవ్, నారాయణ అధ్యక్షతన జరిగిన మాహా సభలకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మట్లాడుతూ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడితే ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయబడుతోంది.గ్రామ సచివాలయాల మొదలు కొని మండల కేంద్రాల వరకు పంటలు, సర్వస్వం రైతులు కోల్పోయా రని,ఖరీఫ్లో పంటలు నష్టపోయారాని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరితే ప్రభుత్వం పెడ చెవిన పెడుతోందని మండి పడ్డారు. కరువు మండలాలుగా ప్రకటించారు కానీ కరువు సహాయక చర్యలు చేపట్టలేదన్నారు. బ్రిటీష్ మాన్ వాళ్ళని అమలు పరచాలన్నారు.ఆనాడు బ్రిటిష్ వాల్లు అధికారంలో ఉన్నప్పుడు ఏ రకంగా అయితే ఆదుకునేటటువంటి పద్ధతిలో మానువల్ ఉందో మానువల ను అమలుపరిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు.చాలా దుర్భరమైన పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతులకు సంబంధించి ఏ పంట నష్ట భీమాలు కూడా రాలేదన్నారు. ఇంతకుముందు రైతులే బీమా కట్టుకునే వాళ్ళు.ఉచిత పంటల బీమా అని చెప్పి జగన్ మోహన్ రెడ్డి ఆశలు పెట్టి ఇక్కడ కూడా బీమా కట్టిన దాఖలాలు లేవుఅని అన్నారు. కల్యాణదుర్గానికి జగన్ మోహన్ రెడ్డి వస్తున్నారని తెలిసి కలవడానికి మూడు టీములుగా ఏర్పడి వెళ్తే ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు.రెండు వేల రూపాయలు డబ్బులు వేస్తున్నట్లుగా రైతులను నమ్మించి ఇంతవరకు డబ్బులు జమ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, ఎపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామక్రిష్ణ,నారాయణ స్వామి, కేశవ రెడ్డి, శ్రీరాములు, మానవ హక్కుల సంఘం నాయకుడు బాష, పండ్ల తోటల సంఘం నాయకుడు మురళి, సీపీఐ, రైతు సంఘం నాయకులు, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వే అంతా తప్పుల తడక

రామన్న అనే రైతు ఆందోళన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: జగనన్న భూశాశ్వత హక్కు. భూ రక్ష పథకంలో భాగంగా చేపడుతున్న భూముల రీసర్వే అంతా బొమ్మనహల్ మండలంలో గందరగోళంగా మారిపోయింది. రైతులు సాగుచేసే భూమి విస్తీర్ణం నుంచి పాసుపుస్తకాల్లో ముద్రించే పేర్లు,ఆధార్,ఫోన్ నంబర్లు అన్నింటా తేడాలు వెలుగు లోకి వస్తున్నాయి. దీంతో రైతులు అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నారు. గ్రామానికి చెందిన రైతు రామన్న శుక్రవారం తాహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేశారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ 166ఏ,167సి సర్వే నంబర్లో 5.60ఎకారల భూమి 163బి3,167సి1 సర్వేనంబర్లో 3.45 ఎకరాల భూమి శ్రీధర్ పేరుపై ఉందని రీసర్వే పట్టాదారు. పాసువుస్తకంలో శ్రీధర్ ఫోటో బదులు ఎవరు గుర్తు తెలియని వ్యక్తి ఫోటోలు పాస్ పుస్తకంలో పొందుపరిచారని రైతు ఆరోపించాడు. 166ఏ, 167సి సర్వే నంబర్లో 5.47.163బి3 013.163బి3 3.65 ఎకరాల భూమి ఉందని ఇందులో సర్వే నంబర్ తో పాటు భూమి యజ మాని వెంకటేశులు ఫోటో బదులు సోదరుడు శ్రీధర్ ఫోటో పొందుపరిచారని రామన్న తెలిపారు.దీంతో రెవిన్యూ అధికారులు దృష్టికి తిసుకోచ్చిన పట్టించుకోవ డంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాహసిల్దార్ శ్రీనివాసుల మాట్లాడుతూ అభ్యం తరాలు ఉంటే రాతపూర్వకంగా అర్జీలు తీసుకోని పరిష్కరిస్తామని తెలిపారు.

క్రీడలు...శారీరక మానసికోల్లాసం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : నిత్యం విధుల్లో బ్యుజీగా ఉండే పోలీసు సిబ్బందికి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మానసికంగా, శారీరకంగా ఎంతో ఉల్లాసాన్ని కల్గిస్తాయని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అభిప్రాయపడ్డారు. కొంత వరకు పని ఒత్తిడి నుంచి కూడా ఉపశమనం పొందవచ్చని, నిత్యం మనం చేసే విధులకు ఈ క్రీడా స్ఫూర్తి ఎంతో దోహదం చేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జరిగే జిల్లా పోలీస్ స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ -2023 స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ స్పోర్ట్ మీట్లో జిల్లాలోని సబ్ డివిజన్లు, ఆల్ వింగ్స్ కలిపి 7 బృందాలు పాల్గొన్నాయి. ముందుగా స్పోర్ట్స్ మీట్ అండ్ గేమ్స్ మీట్ ప్రారంభమయినట్లు సంకేతంగా కాగడా(జ్యోతి) వెలిగించారు. పతాకాలను ఆవిష్కరించారు. శుభ సూచికగా తెల్ల కపోతాలను, బెలూన్లను ఎగురవేశారు.ఆతర్వాత ఎస్పీ మాట్లాడారు. ఆయన మాటల్లోనే గౌరవ డిజిపి ఆదేశాల మేరకు ప్రతీ సంవత్సరం స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహిస్తున్నాం. పోలీసులు నిత్యం బ్యుజీగా ఉండటం, ఒత్తిడికి గురవుతున్న సిబ్బందికి ఈ స్పోర్ట్స్,గేమ్స్ మీట్ ఎంతో మానసికోల్లాసాన్ని ఇస్తుంది. హోదాలు మరచి అందరూ ఒక టీంగా ఏర్పడి కష్టించాల్సి ఉంటుంది. చిన్న పెద్ద అనే బేధాలు లేకుండా సిబ్బంది మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుంది. అంతేకాకుండా ఒక పని కోసం అందరూ కలసి శ్రమించే తత్వం అలవడుతుంది. సిబ్బంది మధ్య సమన్వయం పెరుగుతుంది. సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తే ఎలాంటి సవాళ్లనైనా సులువుగా ఎదుర్కో వచ్చు. పోలీసుశాఖలో ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, దేహదారుఢ్యం కల్గి ఉండటం చాలా ముఖ్యం అని తెలిపారు. వచ్చే స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌కు మరింత మెరుగైన ఆరోగ్యంతో పాల్గొనేలా సిద్ధం చేసుకోవాలన్నారు. స్పోర్ట్ అండ్ గేమ్స్ లో పాల్గొనే ప్రతీ ఒక్కరూ నిబద్ధత కల్గి ఉండాలి అని పేర్కొన్నారు. ఇదే మాదిరి గానే నిత్యం మనం చేసే విధుల్లో నిబద్ధత కనబరిస్తే ప్రజలకు మెరుగైనసేవలు అందించవచ్చు. తద్వారా పోలీసుశాఖకు కూడా మంచి పేరు వస్తుంది. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, జి.రామకృష్ణ, ఆర్ ఐ లు హరికృష్ణ, రాముడు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది,పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, శ్రీనివాసుల నాయుడు, శివప్రసాద్, రమణ, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రాకున్న నిధులు-పారిశుధ్యంకి నిధులు లేవా..!

విశాలాంధ్ర-పామిడి: ఆడుదాం ఆంధ్రా ప్రోగ్రాంకి ఉన్న నిధులు, గ్రామాలలో పరిశుభ్రతకు నిధులు కరువు అని డిమాండ్ చేసిన అనంతపురం పార్లమెంట్ డాక్టర్ సెల్ పత్తి హిమబిందు మీడియాతో మాట్లాడుతూ అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం పామిడి గ్రామ పంచాయతీ వివిధ గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా ప్రోగ్రాం కి పంచాయితీ లో ఉన్న ఒక కాలేజ్ గ్రౌండ్ లో క్లీనింగ్ పనులు ప్రారంభించారు. దానికి మేము సంతోషం వ్యక్తం చేస్తున్నాము కానీ అదే పలు పంచాయితీ గ్రామానికి మార్గంలో కంప చెట్లు రోడ్‌కి ఇరువైపులా పెరుగాయి వాటిని తొలగించ దానికి పంచాయితీకి నిధులు లేవు గ్రామంలో కనీసం వీధి బల్బులు పెట్టడానికి పంచాయితీలలో నిధులు కరువు,ప్రతి సంవత్సరం గ్రామంలో వసూలు చేస్తున్న టువంటి ఇంటి పన్ను నీటి పన్ను ఏమవుతున్నాయి వాటికి సమాధానం లేదు. గ్రామంలో వేలాది రూపాయలు టాక్స్ రూపంలో కట్టించుకుంటున్నారు. ఆ డబ్బులు ఎక్కడ వాడారు తెలీదు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రామ స్వరాజ్యం అని చెప్పి ఉన్న పంచాయితీ ఆఫీస్ లని మూసివేసి కొత్త ఆఫీస్ లని కడుతే గ్రామ స్వరాజ్యం రాదు నిజంగా గ్రామాలు అభివృద్ధి బాటలో ఉంటే గ్రామ స్వరాజ్యం వస్తుంది అని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి వారి పార్టీ నాయకులకు తెలియజేస్తున్నాం. దేశంలో మళ్ళీ కరోనా విజృంభిస్తోంది. అలాంటి సమయంలో ఇలాంటి ప్రోగ్రామ్ పెట్టి రాష్ట్రాన్ని ఏమి చేయాలి అనుకుంటున్నారో వారికే తెలియాలి నిజంగా రాష్ట్రంలో యువతనీ ఉద్ధరించాలి అని ముఖ్యమంత్రికి ఉన్నింటే గత 4.6 సంవత్సరాలుగా ఏమి చేశారు. రాష్ట్ర యువతకు పాదయాత్రలో చెప్పిన ప్రతిసంవత్సరం ఇస్తా అన్నా జాబ్ కాలెండర్ ఎక్కడ,రాష్టానికి ప్రత్యేక హోదా. ఎక్కడ ,కడప స్టీల్ ప్లాంట్ ఎక్కడ ,విశాఖ రైల్వే జోన్ ఎక్కడా ,రాష్ట్రానికి రావల్సిన నిధులు లేవు. నిజంగా రాష్ట్రంలో ఉన్న. యువతను క్రీడలలో ప్రోత్సహించాలి అనుకున్న వారు గత ఈ నాలుగు సంత్సరాల కాలంలో యువతను ఎందుకు ప్రోత్సహించలేదు పామిడి మండలం లో జి కొట్టాల గ్రామ పంచాయితీ ఉన్నది గ్రామానికి ఆర్టీసీ బస్సు సదుపాయం లేదు, పామిడి పలు గ్రామాల్లో మెయిన్ త్రాగునీరు పైపులు పగిలి పోయి డ్రైనేజ్ వాటర్ కలుస్తుంటే వాటిని బాగుచేయడం నికి పంచాయితీ నిధులు లేవు డ్రైనేజ్ ల దగ్గర బ్లీచింగ్ పౌడర్ వేయడానికి పంచాయితీలలో. డబ్బులు లేవు. కనీసం ఇప్పుడైనా అధికార పార్టీ నాయకులు,అధికారులు స్పందించి వీటిపైన దృష్టి పెట్టాలని కోరుకుంటున్నా ఆడుదాం ఆంధ్రా లాంటి ప్రోగ్రాం లతో పాటు గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని అని మండలప్రజలు కోరుతున్నారు తెలియజేశారు.

వైభవంగా విగ్రహం ప్రతిష్టాపన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ గ్రామం ఆర్డీటి కాలనీలో శుక్రవారం శ్రీ కోల్లపురమ్మ విగ్రహ ప్రతిష్టాపన వైభవంగా జరిగింది. గంగాజలం, తెచ్చి అభిషేకించి పూజలు జరిపించారు. హోమం జరిపించి నవగ్రహ ప్రతిష్ఠించి, కోల్లపురమ్మ విగ్రహ ప్రతిష్టాపన చేసారు. అనంతరం కలశ ప్రతిష్టించి అమ్మ వారికి పుష్పాలంకరణ చేసి నైవేద్యం సమర్పించినా అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు. అమ్మవారిని ప్రతిష్టించిన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-శెట్టూరు : అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన కోర్కెల పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం 18వ రోజులో భాగంగా నిరాహార దీక్ష చేపట్టారు. అంగన్వాడీ మండల అధ్యక్షులు అపర్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 18 రోజు నుంచి నిరసన ఆందోళన చేపడుతున్న కనీసం రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన చెందారు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరాహార దీక్షలో కూర్చున్నారు రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పైన స్పందించకపోవడం నీచమైన చర్య అని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మా డిమాండు పరిష్కరించ లేనప్పుడు రాబోయే రోజుల్లో ఉదృతంగా వివిధ రకాల అందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు అంగన్వాడీ వర్కర్ యూనియన్ పైన ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని,అంగన్వాడి వర్కర్లు జీతాలు పెంచాలని, న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఈరోజు నిరాహార దీక్షలో కామాక్షమ్మ, లక్ష్మీదేవి, పార్వతి, తిమ్మక్క, రేణుక, అరుణ జ్యోతి, ద్రాక్షాయిని సుజాత, కవిత, సరోజమ్మ, వన్ను రక్క, సరస్వతి గౌరీ, గంగాదేవిఅంగన్వాడి కార్యకర్తలు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: అంగన్వాడి మహిళల న్యాయబద్ధమైన సమస్యలను ప్రభుత్వం నెరవేర్చాలని ఫర్ ద పీపుల్ ట్రస్ట్ చైర్మన్ కాంచన గంగ డిఎన్ మూర్తిలు పేర్కొన్నారు. శుక్రవారం అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన నిరసన శిబిరానికి వెళ్లి వారికి మద్దతు తెలిపి నిరసన కార్యక్ర మాన్ని హాజరైన ప్రతి కార్యకర్తకు భోజన వసతి కల్పించారు. నిరసన చేపట్టిన 17 రోజులు పూర్తి అయిన రాష్ట్ర ప్రభుత్వంలో చలనం రాకపో వడం బాధాకరమన్నారు. నిరసన చేపట్టిన వారికి అన్నదాన అన్నదానం చేయడం నాఅదృష్టంగా భావిస్తామన్నారు.ప్రభుత్వం స్పందించి అంగన్వాడి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహాళ్, డి.హీరేహాళ్ మండలాల్లో విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ లక్ష్మీరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ 132 కేవీ ఓబులాపురం విద్యుత్ లైన్ మార్పు చేసే పనులు నిమిత్తం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు సరఫరా నిలిపివేస్తుమన్నారు. బొమ్మనహాళ్, డి.హీరేహాళ్ మండలాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు, రైతులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ

మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో అనంతపురం రూరల్ మండల తెదేపా నాయకులతో సమావేశం నిర్వహించి.పలు సూచనలు చేశారు. ఈ రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో రాప్తాడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచాలన్నారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించినప్పటి నుంచి గతవారం వరకు సుమారు 50శాతం జరిగిందని,గత వారం నుంచి నెమ్మదించిందన్నారు. ఇప్పటి నుంచి నాయకులు ఇంకను రిజిస్ట్రేషన్ చేయకుండా మిగిలిపోయిన ప్రతి ఇంటికీ వెళ్లి మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించి ప్రతి ఇంట్లో రిజిస్ట్రేషన్లు చేయించాలని ఆదేశించారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎవరూ నిర్లక్ష్యంగా ఉండవద్దని ఆమె సూచించారు.మినీ మ్యానిఫెస్టోలోని పథకాలు మనకు అస్త్రం లాంటివని దీనిని మనం సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఇప్పటికే తాను కాలనీలు, గ్రామాలలో పర్యటించానని పథకాల పై మంచి స్పందన వచ్చిందన్నారు. మినీ మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ రిజిస్ట్రేషన్లు చేయించడంతో పాటు.. ప్రభుత్వంలో లోటు పాట్లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సునీత సూచించారు.

అంతర్జాతీయ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది కానిస్టేబుల్ విష్ణు భగవాన్

విశాలాంధ్ర - యాడికి : చరిత్రకు సజీవ సాక్ష్యాలు ఈ పురాతన నాణెములని వీటిని ఎంతో ఇష్టంగా సేకరించి విజ్ఞానం నిమిత్తం ఈ 2023/08/29 వ తేదీ తెలుగు బాషా దినోత్సవం సందర్భంగా రాయల చెరువు జెడ్ పి హెచ్ హైస్కూల్ లో నిర్వహించిన ప్రదర్శనలో చారిత్రక నాణెములను పరిశీలన చేసి ఆస్ట్రేలియాలోని సిడ్నీ హిస్టరికల్ గ్రూపు వారు ప్రశంసిస్తూ మన తెలుగు రాష్ట్రాల నుండి ఎ.జీ.ఎల్ అవార్డ్ 2023) (ఎ గ్రోత్ లెర్నింగ్ 2023) అవార్డ్ ప్రధానం చేయడం ఆనందంగా ఉందని కానిస్టేబుల్ విష్ణు భగవాన్ శుక్రవారం తెలిపారు. నా ఈ నాణెముల సేకరణకు సహకరించిన నాతోటి కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 30,డిసెంబర్ 2023

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-బత్తలపల్లి: బత్తలపల్లి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యం లో చుట్టుపక్కల గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనీ ర్యాలీ, ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, నియోజకవర్గం కార్యదర్శి మధు రైతు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం కుళ్ళయప్ప, సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్ తదితులున్నారు. సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి పేద ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వారికి ప్రతి పేద కుటుంబానికి మూడు సెంట్లు కల్పించి వ్యవసాయానికి ఉపయోగపడే పనిముట్లు, అదేవిధంగా ఎనుములు, ఎద్దుల బండ్లు పెట్టుకునే దానికి మూడు సెంటర్లో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబానికి ఒకటిన్నర సెంట్ చొప్పున ఇస్తామని చెబుతోంది కానీ ఈ బత్తలపల్లి మండలంలో చాలామంది పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేని పరిస్థితి ఇప్పటికైనా ఈ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి మూడు సెంట్లు ఇచ్చి ప్రభుత్వం నుంచి ఇసుక ,సిమెంట్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిటి శారదా అమ్మకు వినతి పత్రం అందించారు.

ముఖ్యమంత్రి గారు మెగా డీఎస్సీ ఎక్కడ...?

విశాలాంధ్ర - హిందూపురం : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగ లోకానికి తీవ్ర అన్యాయం చేసిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజా, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ మూర్తి నాయకుల సమావేశంలో మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండి పాదయాత్ర చేసే సమయంలో,నిరుద్యోగులకు ఉద్యోగ హామీల వర్షం కురిపిస్తానని,ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని, మెగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేస్తానని, హామీ ఇచ్చినటువంటి జగన్మోహన్ రెడ్డి, వైసిపి ప్రభుత్వంఏర్పాటయ్యాక హామీలన్నీ తుంగలో తొక్కారని విమర్శించారు. వేలకు వేలు కోచింగ్ సెంటర్లకు ఫీజులు చెల్లిస్తూ, తల్లిదండ్రులకు భారం అవుతూ దిక్కుతోచని స్థితిలో నిరుద్యోగులు ఉన్నారని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్యార్థులు మాత్రమే నష్టపోవడం లేదని, నిరుద్యోగులు సైతం నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి మెగా డిఎస్సి నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న 2024 ఎన్నికల్లో నిరుద్యోగుల ఆగ్రహానికి గురవ్వక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు దేవరజ్, గోపాల్, పవన్,గోపి,మూర్తి,మంజునాథ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిందే : అంగన్వాడీలు

విశాలాంధ్ర-ఎన్‌పికుంట : మండల కేంద్రం స్థానిక బస్టాండ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ చేపట్టిన నిరసన మండల కేంద్ర పరిధిలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్లు వెల్ఫేర్లు నిరసన కార్యక్రమాన్ని శుక్రవారం కొనసాగించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి యల్ నరసింహులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు జగన్మోహన్ లు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్ అంగన్వాడి వర్కర్స్ కు అనుకూలంగా మాట్లాడి, ముఖ్యమంత్రిగా అంగనవాడి కార్యకర్తలు ఇంత పోరాటం చేస్తున్న పట్టించుకోకపోవడం చాలా బాధాకరం జగన్ ఇచ్చిన హామీల ప్రకారం తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అధికంగా అమలు చేయాలని, అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు ఇవ్వాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని, మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రం గా మార్చాలని సర్వీసులో ఉండి చనిపోయే కార్యకర్తలకి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలన్నారు.అలాగే అంగనవాడి సమస్యలను సానుకూలంగా పరిశీలించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని తెలిపారు. ఈ సందర్భంగా అంగనవాడి వర్కర్ యూనియన్ సభ్యులైన వకీలా, మహాభూనీష మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాటను మరిచిన జగనన్నకి మేము చేపడుతున్న నిరసన కనపడడం లేదని,పాదయాత్రలో ఇచ్చిన హామీలను మేము అడుగుతున్నా కానీ అధికారం వచ్చిన తర్వాత మా డిమాండ్ విషయంలో మర్చిపోవడం చాలా బాధాకరం మా డిమాండ్ నెరవేర్చే వరకు ఈ నిరసన నిలుపుదల చేసేది లేదని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సిఐటి సభ్యులు నాగరాజు అంగన్ వర్కర్ యూనియన్ సభ్యులు రజియా, భాగ్య, చంద్రకళ, సావిత్రి, సలీమా ,ఆదిలక్ష్మి అంగనవాడి వర్కర్స్, సిబ్బంది,సభ్యులందరూ పాల్గొన్నారు.

300 రోజులు పూర్తి చేసుకున్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండ పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితఆధ్వర్యంలో నిర్వహించిన అన్న క్యాంటీన్ శుక్రవారం నాటికి 300 రోజులు పూర్తి చేసుకోవడంతో సవితని ఘనంగా సన్మానించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు. అనంతరం సవిత మాట్లాడుతూ అన్నదానం సామాజిక ధర్మం అన్ని దానాలలో అన్నదానం శ్రేష్టమైనది. జానెడు పొట్టకు గుప్పెడు మెతుకులు అన్నార్తుల ఆకలి తీర్చాలి అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు సంకల్పంతో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో యువనేత నారా లోకేష్ మార్గదర్శకత్వంత పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద 5రూపాయలకే రుచికర మైన భోజనం 300 వ రోజులు పూర్తీ చేసుకోవడం తో ఎంతో ఆనందంగా ఉందని తెలియ చేసిన సవిత ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్ధారెడ్డి కి మద్దతుగా పలువురు రాజీనామా

విశాలాంధ్ర-ఎన్‌పికుంట: స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి మద్దతుగా కదిరి నియోజకవర్గం వ్యాప్తంగా రాజీనామాల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం మండలంలోని ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు, మరో ముగ్గురు ఎంపీటీసీలు, ఇద్దరు సర్పంచులు తమ పదవులకు రాజీనామా చేస్తూ రాజీనామా లేఖలను ఎంపీడీఓ ఆదినారాయణ కు అందజేశారు. వైసిపి అధిష్టానం వచ్చే ఎన్నికల్లో నూతన అభ్యర్థులను ఎంపిక చేస్తున్న తరుణంలో కదిరి స్థానిక ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి కాకుండా మైనారిటీ వర్గానికి కేటాయిస్తున్నారన్న సమాచారంతో కదిరి నియోజకవర్గంలో ఒక్కసారిగా రాజకీయ వేడి రాజుకుంది. నంబులపూలకుంట మండలంలో ఎంపీపీ, ఇద్దరు వైస్ ఎంపీపీ లు , జడ్పిటిసి కో ఆప్షన్ మెంబర్, ఇద్దరు సర్పంచులు, ఆరు మంది ఎంపీటీసీలు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తమ పదవులకి మూకుమ్మడి రాజీనామాలు సమర్పించారు. అసెంబ్లీ టికెట్ సిద్ధారెడ్డికే కేటాయించాలని, పార్టీకి సంబంధం లేని వ్యక్తి స్థానికేతరుడికి టికెట్ కేటాయిస్తే పార్టీకి పనిచేసేది లేదని తేల్చి చెప్పారు. వైసిపి పక్షాన సిద్ధారెడ్డి కాకుండా మరెవరు పోటీ చేసిన తాము పార్టీకి పనిచేసేది లేదని మండల వైసీపీ నాయకులు వివరించారు.

లేపాక్షిలో రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-లేపాక్షి: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ సమస్యలు పరిష్కరిం చాలని జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు సిపిఐ మండల కార్యదర్శి శివప్ప నాయకులు మద్దతు తెలిపారు. సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ జిల్లా నాయకురాలు సంపూర్ణ ఆధ్వర్యంలో 18వరోజు కూడా నిరసనలు వెల్లువెత్తాయి.కనీస వేతనం,ఉద్యోగ భద్రత, రిటైర్డ్ బెనిఫిట్స్, యాప్ల తొలగింపు,తదితర సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని వారి డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ నాయకుడు గోవిందప్ప,సిపిఐ సహాయక కార్యదర్శి గౌతమ్ కుమార్, మంజునాథ్, రైతు సంఘం నాయకుడు గంగన్న, అంగన్వాడి నాయకురాలు దేవి జయమ్మపుష్ప సమీరాబేగం సునీత పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వల్లం రాజేంద్రప్రసాద్ ఎన్నిక

విశాలాంధ్ర-కదిరి: విజయవాడలో దాసరి నాగభూషణరావు భవనంలో ఏఐఎ స్ఎఫ్ రాష్ట్ర సమితి సమావేశం లో శ్రీ సత్యసాయి జిల్లా నుండి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వల్లం రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వల్లం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ జూనియర్ కళాశా లలో మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించాలని అన్నారు. నూతనంగా ఏర్పడిన శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ,ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలను సాధించేందుకు పోరాటానికి జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల ను చైతన్యవంతం చేసి విద్యావంతులు, మేధావులతో ఉద్యమాన్ని చేపడతాన న్నారు.గతంలో ఏఐఎస్ఎఫ్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల కార్యదర్శి నుండి డిగ్రీ కళాశాల కార్యదర్శిగా,కదిరి పట్టణ కార్యదర్శిగా, నియోజకవర్గ కార్యదర్శిగా రెండుసార్లు, అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శిగా రెండుసార్లు ,జిల్లా ఉపాధ్యక్షులుగా రెండుసార్లు, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, నూతన సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శిగా,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేసి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనారు.నా ఎన్నికకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితికి, సిపిఐ రాష్ట్ర సమితికి, సిపిఐ జిల్లా సమితికి ఉద్యమాభివందనాలు తెలిపారు.

కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయండి

విశాలాంధ్ర-తనకల్లు : దశాబ్దాలుగా కళాకారువృత్తినే పోషణగా పెట్టుకుని కోలాటం హరి భజనలు పంచరత్నం డ్రామాలు వివిధ జానపద కళలను ప్రదర్శిస్తూ అణగారి పోతున్న కలలను భావితరాలకు అందిస్తూ ఎలాంటి ప్రభుత్వ సహాయం లేకుండా జీవనం సాగిస్తున్నామని మాకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని తనకల్లు మండల తాహసిల్దార్ శోభా సువర్ణమ్మకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తింపు కార్డులు లేనందున ప్రభుత్వం ద్వారా కళాకారులకు అందించే ప్రోత్సాహకాలు సంక్షేమ పథకాలు మంజూరు కాక నష్టపోతున్నామన్నారు. మాకు గుర్తింపు కార్డులు మంజూరు చేయడంలో చొరవచూపి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల వెంకటరమణ, రామకృష్ణ, రామన్న, రామలక్ష్మ, గంగన్న, నరసమ్మ, రవణమ్మ, లక్ష్మీనరసమ్మ, శివమ్మ, కదిరమ్మ, శ్రీనివాసులు, రామలక్ష్మ, అంజనమ్మ తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాం

మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రత్యేక బడ్జెట్ ద్వారా పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్లో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన ప్రత్యేక బడ్జెట్ సమావేశంతో పాటు కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న అధ్యక్షుల ద్వారా 2024-25 సంవత్సరపు బడ్జెట్ పత్రాలను సమర్పించారు. అనంతరం అకౌంటెంట్ శ్రీనివాసులు బడ్జెట్ యొక్క వివరాలను చదువుతూ కౌన్సిలర్లకు వివరించారు.తదుపరి బడ్జెట్ విషయంలోని 32 పేజీల అంశాలలో వచ్చిన అనుమానాలను మున్సిపల్ కమిషనర్ నివృత్తి చేశారు.తదుపరి అజెండాలోని 24అంశాల చదివి వినిపించి, కౌన్సిలర్ల ద్వారా ఆమోదం పొందారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ 2024- 25 సంవత్సరానికి బడ్జెట్ రూ.76,82,34,259 కాగా, మిగులు నిల్వ రూ.1,34,38,263 కలదని తెలిపారు.19/7/2004 జీవో ప్రకారం మురికివాడల అభివృద్ధికి రూ.2,85,96,578, షెడ్యూల్ కులాలకు రూ.1,07,23,717, షెడ్యూల్ తెగలకు రూ.53,61,858, మాతా శిశు సంరక్షణ కేంద్రాలకు రూ.35,74,572, వికలాంగులకు రూ.21,44,743 ను కేటాయించడం జరిగిందన్నారు. 2024-25 ప్రారంభ నిలువ రూ.25,47,28,959 కాగా వసూళ్లు రూ.79,21,08,522, ఖర్చులు రూ.76,82,34,259, ముగింపు నిల్వ రూ.27,86,03,222 కలదని తెలిపారు.గత ఏడాదితో పోల్చితే బడ్జెట్ కేటాయింపులు పెరగడం జరిగిందన్నారు.మిగులు బడ్జెట్ కింద అంచనాల కూడా వేయడం జరిగిందన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి అందరూ మరింత సహాయ సహకారాలను అందించాలని, ఇప్పటికే ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ద్వారా ప్రభుత్వము ఇచ్చిన మున్సిపాలిటీ నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తదుపరి కౌన్సిలర్లు పురుషోత్తం రెడ్డి, జెసిబి రమణ, మేడాపురం వెంకటేష్, చంద మూరి నారాయణరెడ్డి,మాసపల్లి సాయికుమార్,కో ఆప్షన్ నెంబర్ భూశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ నిరాశ్రయుల కేంద్రాలలో తక్కువ మంది ఉన్నారని, గతంలో బడ్జెట్ ద్వారా అది ఎంతవరకు ఖర్చయిందని వారు ప్రశ్నించారు. స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ నిరాశయుల కేంద్రాలకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు.తద్వారా అవకతవకలకు తావుండదని,ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుత జనాభాను దృష్టిలో ఉంచుకొని స్మశాన వాటికను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా పట్టణములో రోడ్లు గుంతలు కావడంతో వాహనాలు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నాయని వాటిపై పరిష్కరించే దిశలో వెనువెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం దేశంలో రాష్ట్రంలో మరోసారి కరోనా వచ్చిందని, ముందస్తు చర్యగా పట్టణంలో ఎవరికి కరోనా రాకుండా తగిన జాగ్రత్తలను తీసుకొని ప్రజలకు వైద్యుల ద్వారా అవగాహన కార్యక్రమాలను, యుద్ధప్రాతి పథకాన చేపట్టాలని, పట్టణంలో ఏ ఒక్కరు కూడా మృతి చెందకుండా గట్టి చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. అనంతరం వార్డు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకొని రాగా, స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఆయా అధికారులకు సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని వారు ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి కౌన్సిలర్లు తప్పనిసరిగా తీసుకొని వెళ్లి, అవగాహన కల్పించి, లబ్ధిదారులుగా చేర్చే బాధ్యత ఉందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శంషాద్ బేగం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లు చందా మూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, కో ఆప్షన్ నెంబర్ షేక్ షమీం, కరీం, మునిసిపల్ ఇంజనీర్ ఈ ఈ సత్యనారాయణ, మున్సిపల్ మేనేజర్ ఆనంద్ కుమార్, కార్యాలయ వివిధ విభాగాల అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ఉద్రిక్త పరిస్థితి

- ▶పుట్టపర్తిలో చెత్తను తొలగించే పనికి పూనుకున్న ప్రజాప్రతినిధులు - అధికారులు
- ▶అడ్డుకున్న మున్సిపల్ కార్మికులు
- ▶పోలీసులు కార్మికుల మధ్య తోపులాట వాగ్వాదం

విశాలాంధ్ర-పుట్టపర్తి : మున్సిపల్ కార్మికుల సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది. పట్టణంలో చెత్తాచెదారం ఎక్కడ చూసినా గుట్టలు గుట్టలుగా పేరుకుపోయింది. దీంతో ప్రజాప్రతినిధులు అధికారులు చెత్త తొలగించే పనికి పూనుకున్నారు.వీరికి తోడుగా కొంతమంది కూలీలను తీసుకొచ్చారు. విషయం తెలుసుకుని మున్సిపల్ కార్యాలయం ముందు నిరవధిక దీక్షలో ఉన్న కార్మికులు సిఐటియు నాయకులు ప్రధాన రహదారి గణేష్ గేట్ వద్దకు చేరుకొని చెత్తను ఎత్తే వారిని అడ్డుకున్నారు. శుక్రవారం ఈ సంఘటన జరిగింది. అక్కడ పనిచేస్తున్న కూలీలతో తాము కూడా కార్మికులమేనని మీరు మా పొట్టను కొడతారా అంటూ నిలదీశారు. మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుల పతి, మున్సిపల్ వైస్ చైర్మన్ తిప్పన్న, కౌన్సిలర్ చెరువు భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వైసీపీ నాయకుడు నారాయణరెడ్డి, కార్మికులు వాగ్వాదానికి దిగారు. మీకు చేతనైతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మా నిరవధిక సమ్మెను నిర్వీర్యం చేయడానికి చూడటం భావ్యం కాదని నిలదీశారు. దీంతో పట్టణ సీఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకుని మున్సిపల్ కార్మికులను లాగేస్తూ అరెస్టు చేస్తామని హెచ్చరించడంతో అరెస్టు చేసుకోండి మేము భయపడమని కార్మికులు తేల్చి చెప్పి చెత్తకుప్పలను తొలగింపును అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు కార్మికుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పోలీస్ ఈ సంఘటనలో మారెక్క అనే మహిళ కార్మికురాలు సొమ్మసిల్లి పడిపోయింది. ఆమెకు మహిళా పోలీసులు తోటి కార్మికులు ఆమెకు తాగునీరు అందించి సపర్యాలు చేశారు. ప్రజా ప్రతినిధులు, సీఐ కొండారెడ్డి కార్మికులకు నచ్చచెప్పి ప్రయత్నం చేశారు. పట్టణంలో పారిశుద్ధ్యం లోపిస్తే ప్రపంచ ప్రఖ్యాత చెందిన పుట్టపర్తిలో దుర్గంధంగా ఉంటే భక్తులకు ఇబ్బంది కలుగుతోందని, చెడ్డ పేరు వస్తుందని నచ్చ చెప్పారు. కేవలం ప్రధాన రహదారిలో మాత్రమే తొలగిస్తామని చెప్పారు. గంటసేపు తోపులాటలు వాగ్వాదాలతో అరుపులతో కొనసాగింది. చివరికి కార్మికులు వెనుతిరిగి మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుని తిరిగి దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్, మున్సిపల్ యూనియన్ నాయకులు నాగార్జున, రామయ్య, పెద్దన్న, గోవిందు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల డిమాండ్లు న్యాయమైనవే - పల్లె రఘునాథ్ రెడ్డి

మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేస్తున్న సమస్యలు న్యాయమైనవేనని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కార్మికులు నిరసన దీక్షకు టిడిపి జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, ఆనాడు ముఖ్యమంత్రి జగన్ తన పాదయాత్రలో కార్మికులకు ఇచ్చిన హామీలనే కార్మికులు డిమాండ్ చేస్తున్నారే తప్ప గొంతెమ్మ కోర్కెలు ఏమి కోరలేదు అన్నారు. కనీస వేతనాలు ఇవ్వాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని పల్లె డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన టిడిపి జనసేన నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు కోనంకి గంగాధర్, చెన్నకేశవులు, జనసేన జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, డాక్టర్ తిరుపతేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరకు కందులు కొనుగోలు పై శిక్షణా

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్జీవో సమావేశ మందిరములో ధర్మవరం వ్యవసాయ డివిజన్లోని బత్తలపల్లి, తాడిమర్రి, ధర్మవరం, కనగానపల్లి, సికేపల్లి, రామగిరి మండల రైతు భరోసా సిబ్బంది, వ్యవసాయ ఉద్యాన పట్టు సహాయకులకు శుక్రవారం మద్దతు ధరకు కందులు కొనుగోలు పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు, సహాయ వ్యవసాయ సంచాలకులు- ధర్మవరం- కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు కందులు కొనుగోలు యాప్ గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా మద్దతు ధర క్వింటాలకు రూ.7,000గా నిర్ణయించడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి కందుల కొనుగోలు యాప్ గురించి అశ్వర్థ నారాయణ నాయక్ వివరించారు. సంచులు నింపడానికి అయ్యే కూలి ఖర్చులు రవాణా ఖర్చులు, ప్రభుత్వమే భరిస్తుందని వారు తెలిపారు. రైతు సొంతంగా రవాణా చేసుకుంటే రవాణా ఖర్చులు తిరిగి రైతుకు చెల్లించడం జరుగుతుందని వారు తెలియజేశారు. పంటల విషయంపై మరిన్ని వివరాలను కూడా వివరించడం జరిగిందని వారు తెలిపారు. రైతు భరోసా సిబ్బంది రైతుల యొక్క పంటల వివరాలను తెలుసుకోవడం, అధిక దిగుబడి వచ్చే విధంగా సహాయ సహకారాలు, తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సివిల్ సప్లై అశ్వర్థ నారాయణ నాయక్, డి ఎం, మార్క్ఫెడ్ గీత, వ్యవసాయ డివిజన్ మండల వ్యవసాయ అధికారులు రమాదేవి, ఓబిరెడ్డి ,ముస్తఫా, ఉదయ్ కుమార్, మురళి, కృష్ణకుమారి, రైతు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మాధవ నగర్ కెపిటి స్ట్రీట్ చెలిమి వద్ద ఈనెల 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు సీతారామ లక్ష్మణ పంచముఖ ఆంజనేయ స్వామి ద్వాదశ జ్యోతిర్లింగ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా చివరి రోజు శుక్రవారం ఉదయము కలశ పూజ,విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, పంచా మృతాభిషేకం,అలంకరణ అష్టోత్తర నామ పూజలు,ప్రాతఃదీక్ష హెూమము, కల్యా నోసా, శేష హెూమాలు, కలశ ఉద్వాసన దేవత దృష్టి దర్పణ గోదర్శన జ్వాల, బలిహరణ, కుసుమండక్షేదన పూజలను వేద మంత్రాలు,మంగళ వాయిద్యాల నడిమ సాంప్రదాయ పద్ధతిలో ప్రధాన అర్చకులు మోహన్ స్వామి, వారి శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని వివిధ పూలతో ప్రత్యేక పూజలను వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు, భక్తాదులు ఆలయ కమిటీ నడుమ కన్నుల పండుగగా నిర్వహించారు.శిఖర కలశ స్థాపనకు,మూలవిరాట్ విగ్రహాలకు వివిధ పూల లతో అలంకరించి ప్రత్యేక పూజలను,సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించడం జరిగిందని ఆలయ గౌరవాధ్యక్షులు గడ్డం పార్థసారథి, పళ్లెం వేణుగోపాల్, సోలిగాళ్ళ వెంకటేశులు,అధ్యక్షులు బండారు శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు సుందరేషన్, కార్యదర్శి పామయ్యగారి లక్ష్మీనాత్ తెలిపారు.మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని కూడా వందలాదిమంది భక్తాదులు పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ సహకార దర్శి కోటం హేమంత్ కుమార్, కోశాధికారి వెంకట నరసింహులు, సహా కోశాధికారులు నాగభూషణం, రంగనాయకులు, సహకోశాధికారులు నాగభూషణం మామిళ్ళ రంగనాయకులు, సహా అర్చక బృందం భరద్వాజ, ప్రసాద్ శర్మ, రవి స్వామి, రాజశేఖర్, ఫణి కుమార్ శర్మ, గణేష్, లక్ష్మీపతి శర్మ, సుమంత్ కుమార్,ఆలయ కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయాన్ని వెనక్కి ఇచ్చిన అంగన్వాడీలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తాహసిల్దార్ కార్యాలయ ముందు ఆవరణములో గత 17 రోజులుగా అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ వారు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా గురువారం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ సమ్మెకు మద్దతు పలికి తనవంతుగా లక్ష రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం అంగన్వాడీ వర్కర్స్ శుక్రవారం ఆ లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని రాజకీయ నాయకుల దగ్గర ఆర్థిక సహాయం తీసుకోవడం సరైనది కాదని సిఐటియు జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తిరిగి ఆ డబ్బులు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకి ఈనెల 31వ తేదీన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రేగాటిపల్లి గేటుకు సమీపంలో గురువారం రాత్రి సమయంలో ఒక మగ వ్యక్తి రైలు కింద పడి మృతి చెందడం జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహం వద్ద ఎటువంటి ఆధారాలు దొరకలేదని, ఈ వ్యక్తిని గుర్తించిన వారు రైల్వే పోలీస్ వారి మొబైల్ నెంబర్9441238182 సమాచారం అందించాలని తెలిపారు. తలభాగం పూర్తిగా ఛిద్ర మైందని తెలిపారు.

ఎస్ఎస్సి మోడల్ పేపర్ బుక్స్ ఉచితంగా పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని మోటు మర్ల గ్రామములో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయము నందు 2024 మార్చిలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీలకు శుక్రవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన ఎస్ఎస్సి మోడల్ పేపర్స్ బుక్స్‌ను యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ సెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రమావత్ రామకృష్ణ నాయక్, యోగా అసోసియేషన్ అధ్యక్షులు గొర్ల నారాయణరెడ్డి చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ మోడల్ పేపర్స్ విద్యార్థినీలకు ఎంతగానో ఉపయోగపడుతుందని మంచి మార్కులతో పాఠశాలకు మంచి పేరు తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమం స్వర్గీయ చెన్న భారతి జ్ఞాపకార్థం ఆమె తల్లిదండ్రులు త్యాగరాజు, భారతి సహకరించడం నిజంగా అభినందనీయమని వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ. చంద్రకళ, ఉపాధ్యాయినీలు, పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని లక్ష్మీ చెన్నకేశవపురంలో గల అర్బన్ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు శుక్రవారం మానవతా సంస్థ వారు పండ్లు పంపిణీ, గర్భిణీ స్త్రీలకు జాకెట్ పీసులు కూడా పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షులు తల్లం నారాయణ మూర్తి తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గర్భిణీలు సకాలంలో మందులు తీసుకోవాలని, ప్రతినెల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేసుకోవాలని మనస్సును ప్రశాంతంగా ఉంచుకున్నప్పుడే డెలివరీ సులభతరం అవుతుందని తెలిపారు. మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను మానవతా సంస్థ చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్, ఉపాధ్యక్షులు జింక చిన్నప్ప, సహాయ కార్యదర్శి మంజునాథ్,జగ్గా వేణుగోపాల్,రామకృష్ణ పాల్గొన్నారు.

బీసీల ద్రోహి జగన్ మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణ కేంద్రం లోని తెదేపా కార్యాలయం నందు శుక్రవారం సవిత పాత్రికేయులతో మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచీ బీసీలకు సముచిత స్థానం కల్పించింది తెలుగుదేశం పార్టీ నేనని, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీ లను ఇబ్బంది పెట్టారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ తగ్గించింది, 16 వేల మంది బీసీలకు అవకాశాలు లేకుండా చేసింది వైసీపీ పార్టీ ఆదరణ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది.56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామన్నారు. వాటికి కార్పొరేషన్ చైర్మన్ లు నియమించారు కానీ వారికి నిధులు లేవు, విధులు లేవు జగన్ రెడ్డి 2019-20లో రూ.15,061 కోట్లు కేటాయంచి అందులో రూ.10,478 కోట్లను అమ్మవడి, ఆసరా, చేయూత, వాహన మిత్ర స్కీంలకు నిధులు మళ్లించి బీసీలకు దగా చేశాడు. అధికారంలోకి వచ్చింది మొదలు పార్టీలో అందరిని కీలుబొమ్మలుగా ఆడించి ఇప్పుడు ప్రభుత్వ వైఫలాలు ఎమ్మెల్యే మీద నెట్టించి తప్పించుకోవడం జగన్ మోహన్ రెడ్డికె చెల్లిందని ఎద్దేవా చేశారు. వ్యవస్థ ను విధ్వంసం చేయడం తప్ప ఈ నాలుగున్నర సంవత్సరం లో జగన్ మోహన్ రెడ్డి చేసింది ఏమిలేదని ప్రజలు మేల్కొల్చిన అవసరం వచ్చిందని ఆమె తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు వాహనములు అందజేత



విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి సంవత్సరము పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం యొక్క బ్రహ్మోత్సవాలు ప్రత్యేక వాహనముల ద్వారా పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం సాంప్రదాయ పద్ధతిలో జరుగుతుంది. ఈసందర్భంగా దాతలు నూతన వాహనములను, చంద్రప్రభ వాహనము, అభిషేక పీఠమును శుక్రవారం ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం ఆలయ ఈవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వారికి ఆ నూతన వాహనాలను అందజేశారు.చంద్రప్రభ వాహనమునకు దాతలు పంచాంగం సరసా దత్త మూర్తి, సౌందర్యలహరి కుమారుడు బ్రహ్మశ్రీ కాశీ విశ్వనాథ శర్మ కాగా, అభిషేక పీఠమును చేయించిన దాతలు వంకదారి గౌరమ్మ, వంకదారి సత్యనారాయణ శెట్టి జ్ఞాపకార్థం, వంకదారి నాగమణి ,వంకదారి కేశవ రామానుజ ప్రసాద్, వంకదారి నిఖిల, వంకదారి లక్ష్మి చెన్నకేశవ, వంకదారి జయశ్రీ, వంకదారి గోద వ్యవహరించారు. అనంతరం అర్చకులు కోనేరాచార్యులు,భాను ప్రకాష్, మకరందబాబులు దాతల పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించారు. తదుపరి ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం,ఆలయ ఈవో వెంకటేశులు దాతలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రామశాస్త్రి, ఆలయ సిబ్బంది మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 30,డిసెంబర్ 2023

వచ్చే ఎన్నికల్లో 30 వేలకు పైగా మెజార్టీతో గెలుస్తాం

ప్రజల్ని నిలువునా మోసం చేసింది టీడీపీ ప్రభుత్వమే

ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రజల్ని నిలువునా మోసం చేసింది టిడిపి ప్రభుత్వమేనని, వచ్చే ఎన్నికల్లో 30 వేలకు పైగా మెజార్టీతో గెలుస్తామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడులో ఆయా మండలాల పార్టీ కన్వీనర్లు, జెడ్పీటిసి సభ్యుడు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ఇతర ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ నెరవేరని హామీలతో 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రజల్ని నమ్మించి నిలువునా మోసం చేసిందన్నారు. 2024 జనవరి 1 నుంచి 3 వేలకు పింఛన్ పెంచుతున్నామని... ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలోనూ పండుగలా నిర్వహిద్దామన్నారు. వైఎస్ జగన్ సీఎం అయిన తర్వాత రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా 17 వేల ఇల్లు ఇచ్చామని, రూ.1000 కోట్లు ఇంటి పట్టాలు, ఇళ్లకే ఖర్చు చేశామన్నారు. టిడిపి జెండాలు మోసిన వారికి కూడా ఇల్లు కట్టించడంతోపాటు.. పథకాలు అందించామన్నారు. ఎక్కడా లేని విధంగా రాప్తాడు నియోజకవర్గాన్ని అహుడా పరిధిలోకి తీసుకొచ్చామన్నారు. ప్రకాష్ రెడ్డి అనే వ్యక్తి జగనన్న పెట్టిన ప్రతినిధినన్నారు. 20 ఎకరాలు ఉన్న పరిటాల సునీత రెండు వేల ఎకరాలు, వందల కోట్లకు పడగలెత్తిందన్నారు. ప్రజలకు సేవ చేయదానికి ప్రాణాలకు తెగించి కరోనా సమయంలో తిరిగి సేవలందించామన్నారు. కరోనా సమయంలో సునీతకు ప్రజలు కనబడలేదన్నారు. నెల రోజుల్లో తగరకుంట రోడ్డు పూర్తి చేస్తామని..ఇంటింటికి కొళాయి లో భాగంగా పీఏబీఆర్ నుంచి రూ.36 కోట్లతో పనులు ప్రారంభిస్తామన్నారు. అంగన్వాడీలను టిడిపి హయాంలో బెదిరించారని.. నీరు చెట్టులో అనేక అక్రమాలు చేసి అక్రమంగా సంపాదించారన్నారు. నేను అక్రమంగా సంపాదించలేనన్నారు. జగనన్నను సీఎంగా చేసుకుంటే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు.

అంగన్వాడీల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-పామిడి: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు శుక్రవారం నిరవధిక సమ్మెను ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో కొనసాగించారు. ఈ సమ్మెకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కసాపురం రమేష్ మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలన్నారు. కనీస జీతం 26,000 ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి ఇవ్వాలని,గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు,టీఏ, డిఏ బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు.యఫ్.ఆర్.ఎ స్ యాప్ రద్దు చేయాలన్నారు. అన్ని కేంద్రాల్లోనూ కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీ కార్యకర్తలకు వర్తింప చేయాలన్నారు.ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. అంగన్వాడి వర్కర్స్ విషయంలో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాన్నారు. బీమా అమలు చేయాలన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం వర్తింపచేయాలన్నారు.చివరగాఅందుకునే జీతంలో రిటైర్మెంట్ తర్వాత 50% పెన్షన్ ఇవ్వాలన్నారు. అంగన్వాడీల సమ్మెపై ప్రభుత్వం బెదిరింపులు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం జిల్లా కమిటీ మెంబర్ అనిమిరెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్, అంగన్వాడీలు మహాలక్ష్మి, రామాంజనమ్మ, రమాదేవి, మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: హంద్రీనీవా కాలువ నుంచి గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ కి నీటిని మళ్లించకుండా కాలయాపన చేసి జిబిసి రైతులను ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి నిలువునా మోసం చేశాడని ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. శుక్రవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గుంతకల్లు బ్రాంచ్ కెనాల్ కింద 26 వేల ఎకరాలలో మిర్చి పంటను రైతుల సాగు చేశారని హెచ్ఎల్ సి కాలువకు నీరు ఆగిపోయిన తర్వాత పంటలను కాపాడుకోవడానికి హంద్రీనీవా నీటిని జి బి సి కి మళ్ళించాలని పెద్ద సంఖ్యలో రైతులు ఆందోళనలను చేపట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. పంటలు ఎండిపోతున్నాయి. నీటిని ఇవ్వాలని నేషనల్ హైవే పై నాలుగు గంటల పాటు రైతులు ఆందోళన కార్యక్రమాలు కూడా చేయడం జరిగిందని,అయినప్పటికీ కూడా ప్రభుత్వం స్పందించలేదన్నారు. తాను ముఖ్యమంత్రి, రాష్ట్ర ఇంజనీరింగ్ అధికారులు,జిల్లా కలెక్టర్ తో కూడా సంప్రదింపు చేశానని హంద్రీనీవా నుంచి జిబిసి కి నీటిని అందించి పంటలను కాపాడుతామని చెప్పిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి పూర్తిగా

వైఫల్యం చెందారన్నారు. గతంలో తాము ఇలాంటి సమస్య ఎదురైనప్పుడు నీటిని అందించి పంటలను కాపాడడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈసారి కూడా తనకు అవకాశం ఇస్తే రైతుల సహకారంతో జిబిసి రైతులకు నీటిని అందించే కార్యక్రమం చేవడతానని చెప్పడం జరిగిందని అయినప్పటికీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి అడ్డుకోవడం జరిగిందన్నారు.

రైతుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత రావడంతో 170 క్యూసెక్కుల నీరు జిబి సి కాలువకు వెళ్లాల్సి ఉండగా నామమాత్రంగా 30 క్యూసెక్కుల నీటిని మళ్ళించారని ఈ నీరు ఒక గ్రామానికి కూడా సరిపోవన్నారు. హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి జిబిసి కి నీటిని తీసుకొని వెళ్లే కాలువలో పేరకపోయిన గడ్డిని మట్టిని కూడా తొలగించకుండా నీటిని మళ్లించడం వల్ల జిబిసి కాలువకు నీరు వెళ్లడం లేదన్నారు. ఉరవకొండ మండలం వ్యాసాపురం, నింబగల్లు గ్రామాల రైతులతో సమన్వయం చేసుకొని నీటిని మళ్లించకుండా ఆ గ్రామాల రైతులతో ఘర్షణ వాతావరణని వైసిపి నాయకులు సృష్టించారని తెలిపారు. హెచ్ ఎల్ సి కి నీరు ఆగిపోయిన రోజే జి బి సి కి నీటిని మళ్లించాలని రైతుల యొక్క విజ్ఞప్తిని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వేగవంతంగా నీటిని అందించడంలో ఘోరంగా విఫలం చెందారని ఆరోపించారు. విశ్వేశ్వర్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగానే 26 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేసిన రైతులు నష్టపోయారు అన్నారు. దీనికి పూర్తి బాధ్యత విశ్వేశ్వర రెడ్డి వహించాలన్నారు.

మహిళల కష్టాలు తీర్చేందుకే మహాశక్తి పథకం

విశాలాంధ్ర-పామిడి : తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే భాగంగా టీడీపీ అనంతపురం పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు టీడీపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. పామిడి మండలంలోని పాల్యం తండా గ్రామం అప్పాజీపేట గ్రామాల్లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.టీడీపీ అనంతపూర్ పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి తిరుగుతూ మనం చంద్రబాబు నాయుడు గారిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవశ్యకతను, అదే విధంగా సూపర్ సిక్స్ పథకాల ద్వారా వారికి అందే ప్రయోజనాలను తెలియజేశారు. ప్రజల భవిష్యత్తుకు దారి చూపించాల్సిన ప్రభుత్వం. ప్రజల జీవితాలతో ఆడుకుంటోంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయి పథకాలన్నీ అమలుకానున్నాయి. ఈ పథకాలు మహిళాలోకాన్ని మహాశక్తిగా తీర్చిదిద్దనున్నాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్, దేవుడు నాయక్, నేటివ్ నాయక్, రాముడు నాయక్, గోవింద నాయక్, పార్థసారథి, హనుమేష్ రెడ్డి,దేవరపల్లి మాజీ సర్పంచ్ ప్రతాప్, తిరుపాలు, రామంజి, శీన, నల్లప్ప, మునీంద్ర, ప్రతాప్, చాగంటి గోవిందరాజులు, రామయ్య, నారాయణ, కదిరప్ప, మనోహర్, ఉమా నాయక్, రాధా, జానకి, అరుణ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

అయ్యప్ప పూజలో పాల్గొన్న మండల నాయకులు

విశాలాంధ్ర-డి.హిరేహాళ్: మండల కేంద్రంలో వైసిపి సీనియర్ నాయకులు తొండే వెంకటేశులు స్వామి వరుసగా 18వ పడి గురు స్వామి అయప్ప మాల ధరించడంతో శుక్రవారం గురుస్వామి స్వగృహంలో అయప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అయప్ప భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి, అనంతపురం జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, సర్పంచ్ ఓబులాపురం మల్లికార్జున, ఎంపీటీసీ సభ్యులు ఏర్రిస్వామి, వైసిపి సీనియర్ నాయకులు సింగాడి జగదీశ్, గొల్ల సురేష్ స్వామి, వైస్ సర్పంచ్ కరిడి మల్లికార్జున,సింగాడి మంజు,మల్లప్ప పాల్గొన్నారు.

చిట్టెపు రెడ్డి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న చవ్వా గోపాల్ రెడ్డి, రుద్రమ నాయుడు

విశాలాంధ్ర - యాడికి : మండల పరిధిలోని పిన్నేపల్లి గ్రామానికి చెందిన చిట్టెపురెడ్డి సుధాకర్ రెడ్డి కుమారుని వివాహ వేడుకలకు టిడిపి సీనియర్ నాయకుడు, క్లాస్ 1 కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, యాడికి మండల టిడిపి కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు హాజరైనారు. నూతన వధూవరులు కోటేశ్వర్ రెడ్డి, హేమలతను ఆశీర్వదించి బహుమతి అందజేశారు. ఈ వివాహ వేడుకలకు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గండికోట లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపిటిఎఫ్ నూతన క్యాలెండర్లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం ఏపిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్లు మరియు డైరీలను మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ మరియు స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం లో వస్తున్న మార్పులకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు సామర్థ్యాలను మెరుగుపరచుకోవాలని వారు కోరారు. అదేవిదంగా స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఏపిటిఎఫ్ ఎప్పుడు ముందు ఉంటుందని, ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా ఏపిటిఎఫ్ నిరంతర సమస్యలపైన పోరాటాలు, ఉద్యమాలు చేస్తుందని తెలియజేశారు. కావున ప్రతి ఉపాధ్యాయుడు హక్కులకై కలబడు-బాధ్యాలకై నిలబడు" అనే నినాదాన్ని గుర్తుంచుకొని ఏపిటిఎఫ్ సంఘం చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యంజేరప్ప, మండల శాఖ అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఆంజినేయులు, జిల్లా కౌన్సిలర్ వెంకటేష్, శ్రీనివాసులురెడ్డీ, రెడ్డప్ప, మహేష్, నారాయణప్ప, రంగనాథ్, రమేష్, తిమ్మప్ప, నాగభూషణరావు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అభయ మరియు నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు పూర్తి అయిన తరువాత ఇంటర్మీడియట్ చేరాలనుకునే వారికి ఏపీఆర్జేసీ, ఇంజనీరింగ్ చేయాలనుకునే వారికి పాలిటెక్నిక్, కార్పొరేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించడానికి ఆర్టిటీ, సెట్ మొదలైన ప్రవేశ పరీక్షలకు సంబంధించి అనంతపురంలో ఏప్రిల్ మొదటి వారం నుండి 30 రోజుల ఉచిత గురుకుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని గుత్తి డిప్యూటీ డిఇఓ శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన సూపర్ 60 గోడ పత్రికలను శుక్రవారం ఉరవకొండలో గణిత ఉపాధ్యాయుల బృందంతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ లో విద్యార్థులకు ఉచిత వసతి,భోజనం,స్టడీ మెటీరియల్ అభయ ఫౌండేషన్ అందజేస్తుందని వారికి శిక్షణను నిస్వార్థ ఫౌండేషన్ లోని ప్రభుత్వ ఉపాధ్యాయులు గా పని చేస్తున్న విషయ నిపుణులు, పాఠ్య పుస్తక రచయితలు, అనుభవం ఉన్న ఉపాధ్యాయులచే విలువలతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గణిత కాంప్లెక్స్ కార్యదర్శి మరియు నిస్వార్థ ఫౌండేషన్ అధ్యక్షులు తాటికొండ వెంకట్ మాట్లాడుతూ ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ సూపర్ 60 కు అర్హులని మూడు దశలలో ఎన్నిక చేయడం జరుగుతుందని మొదటి దశలో జనవరి 20లోపు ఆన్లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలి. రిజిస్టర్ అయినవారు 21, జనవరి 2024న వారికి దగ్గరగా ఉన్న 12 కేంద్రాల్లో ఆన్లైన్లో మొబైల్ ఫోన్లో పరీక్ష రాయాల్సి ఉంటుందని తెలిపారు. మూడవ దశలో అనంతపురంలో ఆఫ్లైన్లో పరీక్ష రాయవలసి ఉంటుందని అత్యున్నత ప్రతిభ కనబరిచిన 120 మందికి (శ్రీ సత్యసాయి జిల్లా నుండి 60 మందికి,అనంతపురం జిల్లా నుండి 60 మందికి) కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాల్లో వ్యతిరేకత

---గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్---

విశాలాంధ్ర-పామిడి : స్థానిక మండల పరిధిలోని జి.కొట్టాల గ్రామం కాలాపురం గ్రామలలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్. జితేంద్ర గౌడ్ యువ నాయకులు అనిల్ గౌడ్, ధర్మ తేజ్ గౌడ్, రామ్ తేజ్ గౌడ్ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతు ఈవైసీపీ పాలనలో జగన్ చేస్తున్న అవినీతిపాలను,సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు మిత్రపక్షం జనసేనతో కలిసి వివరించారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ జగన్ అధికారాన్ని చేపట్టాక దోపిడీ,దౌర్జన్యం, కక్షసాధింపు రాజకీయాలు చేస్తూ ప్రజలను వేదిస్తున్నాడని,ప్రతి వస్తువుపై ధరలు పెంచేసి ప్రజలపై అధిక మొత్తంలో సొమ్ము వసూలు చేస్తున్నాడన్నారు,రాష్ట్రంలో ఇసుక అందుబాటులో లేకుండా చేసి రోజువారి కూలి చేసుకొనే భవననిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా పొట్టకొట్టాడని మండిపడ్డారు. బాబాయ్ హత్య చేసిన నిందితులను కాపాడుకుంటూ, తల్లికి,చెల్లికి న్యాయం చేయలేని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడని జగన్ పాలనలో అన్ని వర్గాల్లో వ్యతిరేకత మొదలైంది అన్నారు.గ్రామ

ప్రజలు మాట్లాడుతు కరెంట్,ఆర్టీసీ చార్జీలు పెంచడానికి,మా గ్రామంలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని ప్రశ్నించగా అధికారం చేపట్టిన వెంటనే ఏర్పాటు చేస్తామన్నాను.రాష్ట్ర ప్రజలు బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి,మల్లేష్ రెడ్డి,ఆదిరెడ్డి,ఆంజనేయులు, లక్ష్మి నారాయణ,ఓబిలేసు,సూరి,తిప్ప రెడ్డి,ధనుంజయ సుధాకర్, లక్ష్మన్న, చలపతి, అరవింద్, అనిల్, సూర్య నారాయణ, మురళి,నల్లప్ప, సుధాకర్, వెంకటేస్, రామ్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

శంకర్ నారాయణ ముద్దు-ఉషశ్రీ చరణ్ వద్దు

విశాలాంధ్ర-సోమందేపల్లి: సోమందేపల్లి మండలంలోని వైసిపి నాయకులు కన్వీనర్ నారాయణరెడ్డి, ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం, జడ్పిటిసి డి సీ అశోక్, సేవాదళ్ అధ్యక్షులు వేణు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వైయస్సార్ సర్కిల్ వద్ద మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర ఫ్లకరుడులు ప్రదర్శిస్తూ శంకర్ నారాయణ ముద్దు ఉషశ్రీ చరణ వద్దు అని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మా బడుగు బలహీన వర్గాల పేదల పక్షపాతి శంకర్ నారాయణ కు పెనుకొండ నియోజకవర్గ టికెట్ కేటాయించాలని శంకర్ నారాయణ కు నియోజకవర్గంలో అన్ని రకాల ప్రజలతోనూ మంచి సత్సంబంధాలు ఉన్నాయని అలాంటి వ్యక్తి మాత్రమే ప్రతిపక్ష పార్టీని ఢీ కొట్టి వైసీపీ జెండా ఎగరవేయగలరని ఎటువంటి పరిచయం లేని సొంత నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అసంతృప్తి తెచ్చుకున్న ఉషశ్రీ చరణ్ కు సీటు కేటాయిస్తే ఆమె గెలవడానికి అవకాశమే లేదని ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన ఉషశ్రీ చరణ్ ఆ నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలే ఆమెను వ్యతిరేకిస్తుంటే అలాంటి వ్యక్తిని పెనుగొండకు కేటాయించి శంకర్

నారాయణ కి అవకాశం ఇవ్వకపోతే మేము పార్టీ తరఫున పనిచేయడానికి సిద్ధంగా లేమని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని బండ్లపల్లి పంచాయతీలోని పొలాల్లో గత పది సంవత్సరాల నుండి నిర్వహించిన జాతీయ ఉపాధి హామీ పనులను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ టీం సభ్యులు శృతి గుప్తా, సీనియర్ సైన్సెస్ అనీషా ,అజీమ్, రావత్ ,పరశురాం, శ్రీనివాస, అనిల్, గోవింద చారి, ఈ పనులను వారు పరిశీలించారు. మూడు రోజులపాటు ఈ గ్రామంలో చేపట్టిన ఉపాధి పనులను పరిశీలించారు. ఫారం పండ్లు తవ్వకాలు మామిడి తోటలు వాటర్ షెడ్ కింద జరిగిన తదితర పనులను పరిశీలించారు. ఈ పనులు నాణ్యతగా ఉన్నాయా లేవా అని పరిశోధన చేశారు. నిధులు దుర్వినియోగం చేయకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కూలీలు రైతులు ఈ పనులను సద్వినియోగం

చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి రఘునాథరెడ్డి, ఏపీఓ నాగిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, నరసింహులు, రామ్మోహన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు హేమాద్రి ,సురేంద్ర, నరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి ,మహేష్ ,బాబా ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు తీర్చాలని కళ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన

విశాలాంధ్ర-తనకల్లు: పాదయాత్రలో ఇచ్చిన హామీలను తీర్చి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా 18వ రోజు కళ్లకు గంతలు కట్టుకొని సిఐటీయు ఆధ్వర్యంలో 150 మంది హెల్పర్లు టీచర్లు కలిసి వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేసి మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్లుగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఎఫ్. ఆర్. ఎస్. ఎఫ్. రద్దుచేసి పని భారం తగ్గించాలన్నారు. హెల్పర్స్ ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలు పెంచాలని, సర్వీస్ లో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, 2017 నుండి టీఏ బిల్లులు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు తీర్చే వరకు సిఐటీయు ఆధ్వర్యంలో పోరాటాలు ఆగవని మున్ముందు మరింత ఉధృతం చేస్తామని సిఐటీయు నాయకులు శివన్న వేమనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సంఘం జయమ్మ, నాగలక్ష్మి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలు నవమోసాలయ్యాయి

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎన్నికల హామీల అమలులో సిఎం జగన్ వైఫల్యంపై "నవరత్నాలుం మేనిఫెస్టోం జగన్ రెడ్డి పాదయాత్ర హామీల అమలులో 85% ఫెయిల్- నవరత్నాలు నవమోసాలయ్యాయి" అను పుస్తకాన్ని విడుదల చేసిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె. పార్థసారథి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలను వేధింపులకు గురిచేస్తున్న సి.ఓ పై చర్యలు తీసుకోవాలని కమిషనర్ కి వినతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో తిమ్మాపురం శ్రీ వెంకటేశ్వర మహిళా పొదుపు సంఘం సంబంధించిన సభ్యులు రుణాలు తీసుకొని రెగ్యులర్గా కడుతున్నారు. అయితే మున్సిపల్ పరిధిలో ఉన్న మేము ఆఫీస్ కి పోయి మా సంఘం ఆన్లైన్ లో ఉన్నది పేర్లు ఉన్నాయి కానీ అప్డేట్ కాలేదని సి ఓ నబీ రసూల్ వారి దగ్గరకు పోయి సంతకం కోసం వెళ్తే సంతకం పెట్టకుండా నానా ఇబ్బందులు గురి చేస్తున్నారు. గత రెండు నెలల నుండి ఆఫీస్ చుట్టూ తిప్పుతున్నారు. మీరైనా స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని, సంఘాల సభ్యులకు సంతకాలు పెట్టాలని కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ కి వినతీ పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమేష్, తిప్పన్న, ఐకేపీ యానిమేటర్స్ లక్ష్మీదేవి ,నారాయణ, సుభద్రమ్మ, శారదమ్మ డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.